జన్యుచికిత్స

1. సరిగా పనిచేయని జన్యువులను గుర్తించి, వాటిని సక్రమంగా పనిచేసే జన్యువులతో భర్తీచేయడమే?

జ. జన్యుచికిత్స

2. వంశపారంపర్య వ్యాధుల చికిత్సలో భాగంగా వ్యక్తి కణాల్లోకి జన్యువులను ప్రవేశపెట్టడమే?

జ. జన్యుచికిత్స

3. జన్యు చికిత్స ప్రధాన ఉద్దేశం?

జ. ఉత్పరివర్తన ఫలితంగా లోపయుత అసాధారణ యుగ్మ వికల్పకానికి ప్రతిస్థాపంగా ఓ సాధారణ జన్యువును చేర్చడం

4. జన్యు చికిత్సలోని రకాలు?

జ. దైహిక జన్యు చికిత్స, జనన శ్రేణి జన్యు చికిత్స

5. దైహిక కణాలను లక్ష్యంగా చేసుకుని జన్యువులను ప్రవేశపెట్టడాన్ని ఏమంటారు?

జ. దైహిక జన్యు చికిత్స

6. జనన కణాలను లక్ష్యంగా ఎన్నుకుని జన్యువులను ప్రవేశపెట్టడాన్ని ఏమంటారు?

జ. జనన శ్రేణి జన్యు చికిత్స

7. ఇప్పటి వరకు మానవుల్లో ఏ కణాలను లక్ష్యంగా చేసుకొని ప్రయోగాలు చేస్తున్నారు?

జ. దైహిక కణాలు

8. మానవుల్లో అత్యంత వివాదాస్పదమైన జన్యు చికిత్స?

జ. జనన శ్రేణి జన్యు చికిత్స

9. దైహిక జన్యు చికిత్సలో జీవి దేహం వెలుపల కణాల్లో జన్యుమార్పిడి చేసి తిరిగి వాటిని జీవిలో యథాస్థానంలో ఉంచే విధానం?

జ. ఎక్స్ వివో(ex-vivo)

10. జీవి దేహంలోనే కణాల్లోకి జన్యువును ప్రవేశపెట్టే పద్ధతి?

జ. ఇన్ వివో(in vivo)

11. సివియర్ కంబైన్డ్ రోగ నిరోధక శక్తిలోపం కోసం (SCID) జన్యుచికిత్స చేయడానికి కారణమైన ఎంజైము?

జ. ఎడినోసిన్ డి అమినేజ్(ADA)

12. నిజకేంద్రక కణాల్లోకి ఇతర పదార్థాలను బదిలీ చేయడాన్ని ఏమంటారు?

జ. ట్రాన్స్ ఫిక్షన్

13. ట్రాన్స్‌ఫిక్షన్‌లో అతి చవకైన పద్ధతి?

జ. కాల్షియం ఫాస్ఫేటు ద్వారా ట్రాన్స్‌ఫిక్షన్

14. బదిలీ చేయదగిన DNA ఉన్న కాల్షియం క్లోరైడ్ ద్రావణాన్ని ఫాస్ఫేటు అయాన్లున్న సెలైన్ బఫర్‌తో కలుపగా ఏర్పడేది?

జ. కాల్షియం ఫాస్ఫేటు

15. బంగారు రేణువులకు అనుసంధానించిన DNAను అధిక పీడనానికి గురిచేసిన వాయువుల సహాయంతో నేరుగా కణంలోకి పీల్చివేసే పద్ధతి?

జ. జీన్‌గన్

16. ప్లాస్మిడ్ DNAను లిపిడ్లతో కలిపినప్పుడు ఏర్పడేది?

జ. లైకోప్లెక్స్

17. కొత్త DNAను సమర్థవంతంగా కణంలోకి బదిలీచేయడానికి, DNA అణువు పాడైపోకుండా రక్షించడానికి వినియోగించే ప్లాస్మిడ్‌లు?

జ. లైకోప్లెక్సెస్, పాలిప్లెక్సెస్